క్లుప్తంగా

బందోబస్తుకు 526 మంది పోలీసులు



జగ్గయ్యపేట: నియోజకవర్గంలో స్థానిక పోలీసులు, కేంద్ర ప్రత్యేక బలగాలతో కలిపి 526మందితో ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన నందిగామ ఏసీపీ డాక్టర్ రవికిరణ్ తెలిపారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం పోలీసు బందోబస్తు సిబ్బందితో సమావేశం నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏసీపీ మాట్లాడుతూ పోలీసు సిబ్బందితోపాటు 200మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కూడా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారన్నారు. మొబైల్ టీమ్‌లు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

మహిళ దుర్మరణం



అనుమంచిపల్లి(జగ్గయ్యపేట): ఆటో, లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం జరిగింది. పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన తునికిపాటి వైకుంఠచారి కుటుంబ సభ్యులంతా తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం ఎర్రారం గ్రామంలోని బాల ఉగ్ర నరసింహస్వామి ఆలయానికి ఆటోలో బయలుదేరారు. అనుమంచిపల్లి వద్ద ఆటో ఫ్లై ఓవర్ దిగుతుండగా ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా ఆగింది. దీంతో ఆటో వేగంగా వెళ్లి లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న సీతమ్మ(58) తలకు తీవ్రగాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. నాగమణి, సంధ్యారాణి, శ్రీను, గణేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. చిల్లకల్లు ఎస్ఐ సతీష్ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీతమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఓట్ల పండుగకు సర్వం సిద్ధం

- పోలింగ్ సామగ్రితో గ్రామాలకు అధికారులు
- పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు
- నేడు ఉదయం 7గంటలనుంచి పోలింగ్
- సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింపు

జగ్గయ్యపేట: నియోజకవర్గంలో సోమవారం జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 2,05,364మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 222 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. 222మంది పీవోలు, 222మంది ఏపీవోలతోపాటు ఒక్కో పోలింగ్‌కేంద్రంలో ఐదుగురు సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. 23మంది రూట్ ఆఫీసర్లు, 23మందిసెక్టార్ అధికారులతోపాటు ముగ్గురు ఏఆర్వోలు, నలుగురు ఆర్ఐలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌సిబ్బంది ఎన్నికలను పర్యవేక్షిస్తారన్నారు. నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి 266 ఈవీఎంలు ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ఆయా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు వెబ్‌కాస్టింగ్ పద్ధతి వినియోగిస్తున్నట్లు చెప్పారు.



పేటలో ఈవీఎంలను అందజేస్తున్న ఆర్వో జి.వెంకటేశ్వర్లు

పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని ప్రకటిస్తామని ఆర్వో తెలిపారు. ఓటర్లంతా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఎన్నికల సామగ్రి పంపిణీ..

జగ్గయ్యపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామగ్రిని ఆదివారం పంపిణీ చేశారు. ఈవీఎంలు, వీవీప్యాట్‌లతోపాటు అవసరమైన సామగ్రిని సిబ్బందికి అందజేశారు. సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు నరేందర్‌సింగ్‌బాలి పరిశీలించారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.ఏఆర్వోలు శేషగిరి, మల్లేశ్వరరావు, అమ్మాజి పాల్గొన్నారు.



ఎన్నికల సామాగ్రితో వెళ్తున్న సిబ్బంది



నందిగామలో ఎన్నికల సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది



నందిగామలో ఎన్నికల సామగ్రితో ఉద్యోగులు



నందిగామ నుంచి బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి ఎన్నికల అధికారులు, సిబ్బంది

నందిగామలో పటిష్ట ఏర్పాట్లు

నందిగామ: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణకు నందిగామ ఎన్నికల అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. స్థానిక కాకాని వేంకటరత్నం కళాశాల ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలోని 222 పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఆదివారం ఈవీఎంలు, వీవీ ప్యాట్లుతోపాటు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఎన్నికల సిబ్బంది ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రానికి చేరుకున్నారు. సామగ్రి పంపిణీ అనంతరం ఎన్నికల సిబ్బంది మధ్యాహ్నం మూడు గంటల తరువాత నిర్దేశించిన రూట్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఎన్నికల సామగ్రి పంపిణీ వద్ద ఆర్వో ఎ.రవీంద్రరావు పర్యవేక్షణలో సరైన వసతులు కల్పించడంపై ఎన్నికల సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.

అభివృద్ధి ప్రణాళికపై ప్రజల హర్షం

- నందిగామలో ఇప్పటికే రూ.570 కోట్లతో అభివృద్ధి పనులు
- భవిష్యత్‌లో చేపట్టిబోయే పనులపై ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన

నందిగామ: గత పాలకులు నందిగామ నియోజకవర్గంలోని ప్రజలను కేవలం ఓటుబ్యాంకుగానే చూశారు...నియోజకవర్గంలోని ప్రజల కనీస అవసరాలను తీర్చే ఆలోచన కూడా చేయలేదు.. గత 30ఏళ్లుగా నందిగామ మాదే అని చెప్పుకునే నేతలు సైతం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టలేదు. అయితే వీరందరికీ భిన్నంగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు ఈ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని ఓ ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి నందిగామ అభివృద్ధిపై చెరగని ముద్ర వేశారు. ఎన్నికల వరకే రాజకీయాలు..మిగిలిన సమయమంతా నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి సారిస్తానని చెప్పి ఆచరణలో హామీని నెరవేర్చి చూపించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో రూ.570 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా నవ నందిగామను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు ఓ డాక్టర్‌గా నేనున్నానని భరోసా ఇచ్చి ప్రతి ఒక్కరిలో ధైర్యాన్ని నింపారు. ప్రముఖ చెస్ట్ స్పెషలిస్ట్‌గా పేరుగాంచిన ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు కరోనా సమయంలో అందించిన సేవలు నిరుపమానమైనవనే చెప్పవచ్చు. తాము లేకపోతే నందిగామ లేదన్నట్లుగా బీరాలు పలికే నేతలు సైతం కరోనా సమయంలో ప్రజలకు ముఖం చాటేయగా, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు సేవలందించడం ఆయనలోని సేవానిరతికి నిదర్శనంగా చెప్పవచ్చు.

అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన..

నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ రానున్న రోజుల్లో నియోజకవర్గంలో తాము చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ఇటీవల విడుదల చేయడం గమనార్హం. నందిగామ అభివృద్ధి, ప్రజల అభ్యున్నతికి తాము చేసిన పనులను వివరించడంతోపాటు భవిష్యత్‌లో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేపట్టాల్సిన ఆయా అభివృద్ధి పనులపై అధ్యయనం చేసి ఈ మేరకు ఓ డాక్యుమెంట్‌ను రూపొందించారు.



నందిగామ నగర పంచాయతీ కార్యాలయం

చెప్పారంటే..చేస్తారంతే..

ప్రజాసమస్యలను సూక్ష్మస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారం కోసం ఎంతదూరమైనా వెళ్లే మనస్తత్వం గల వ్యక్తిగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు పనితీరుపై ప్రజలకు ఇప్పటికే ఓ అవగాహన ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయసహకారాలు, ఆశీస్సులు కూడా ఈ అపూర్వ సహోదరులకు మెండుగా ఉండగా.. దశాబ్దాలుగా అసాధ్యమనుకుంటున్న డివిజన్ కేంద్రం, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతోపాటు వందపడకల ఆస్పత్రి సాధించి తమ సత్తాచాటారు. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు ప్రజలకు హామీ ఇచ్చారంటే తప్పకుండా నెరవేర్చుతారనే నమ్మకం ప్రజల్లో గట్టిగా ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు సోదరులు నందిగామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నూతన ప్రణాళికలు రూపొందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మేనిఫెస్టోపై ప్రజల అభిప్రాయాలు వారి మాటల్లోనే..

ఎమ్మెల్యేపై మాకు నమ్మకం ఉంది..



నందిగామ నియోజకవర్గంలో మునుపెన్నడూలేని విధంగా ఈ ఐదేళ్లలో అభివృద్ధి పనులు చేపట్టారు. అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడం శుభపరిణామం. ఆయనపై మాకు నమ్మకం ఉంది.

రామారి సీతారాం, వ్యాపారి, నందిగామ

కష్టం తెలిసిన నాయకుడు..



ప్రజల కష్టం తెలిసిన మంచి మనస్సు ఉన్న నాయకుడు మా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. మరోమారు గెలిస్తే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తారనే నమ్మకం మాకు ఉంది.

వైఎస్ఎస్ ప్రసాద్, రైతు, చందర్లపాడు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పరిటాల(కంచికచర్ల) : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లంతా ప్రశాంతవాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలని విజయవాడ పోలీస్ కమీషనర్ సీహెచ్‌డి రామకృష్ణ సూచించారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సీపీ రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలంతా సహకరించాలన్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించడంతోపాటు ఆయా గ్రామాల్లో పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఓటర్లను డబ్బు, ఇతర వస్తువుల పంపిణీతో ప్రలోభపెట్టేవారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఓటు వేయాలని సూచించారు. ఆయన వెంట నందిగామ ఏసీపీ బీ రవికిరణ్, సీఐ పి. చంద్రశేఖర్, ఎస్ఐలు పీవీఎస్ సుబ్రహ్మణ్యం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


రాష్ట్ర భవిష్యత్తు కోసం జగనన్న మళ్లీ సీఎం కావాలి

నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల



పెనుగంచిప్రోలు: రాష్ట్ర భవిష్యత్తు కోసం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని నెడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్ ఆకాంక్షించారు. పెనుగంచిప్రోలులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న ఈ సార్వత్రిక ఎన్నికలను దేశం యావత్తూ చూస్తోందన్నారు. ఒక పక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగా, ధైర్యంగా 175 మంది ఎమ్మెల్యే, 25 మంది ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటానని ధీమాగా చెబుతుంటే, మరో పక్క కూటమి మాయమాటలు, బూటకపు మేనిఫెస్టోతో వస్తోందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్య, వైద్య రంగంలో ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో పెనుమార్పులు వచ్చాయని వివరించారు. చంద్రబాబు కుట్రలకు వలంటీర్లను విధుల నుంచి తొలగించటంతో రెండు నెలల్లో వృద్ధులు, దివ్యాంగులు పలువురు పింఛన్ల కోసం ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జగన్‌మోహన్ రెడ్డి పథకాలను కొనసాగిస్తానని చంద్రబాబు అంటున్నారంటే తన ఓటమిని అంగీకరించినట్లేనని స్పష్టంచేశారు. పేదల జీవితాలు బాగుండాలన్నా, సంక్షేమ పథకాలు నిరాటంకంగా లబ్ధిదారుల ఇంటి వద్దనే అందాలన్నా, అభి వృద్ధి పరుగులు పెట్టాలన్నా జగనన్న మళ్లీ సీఎం కావాలన్నారు. విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను గెలుపుతో పాటు రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావటం ఖాయమన్నారు. ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి ఓటువేయాలని కోరారు

ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి జయంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద ఆలయ వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఆయన గొప్పతనాన్ని భక్తులకు తెలియజేశారు. ఆలయ ఈవో కె.రమేష్‌నాయుడు, ఏఈవో తిరుమలేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచి గద్దే ప్రసాద్ మృతి




గద్దే ప్రసాద్(ఫైల్)

కంచికచర్ల : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కంచికచర్ల మాజీ సర్పంచి గద్దే ప్రసాద్(62) ఆదివారం మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 2013-18 వరకు సర్పంచిగా పనిచేసిన ఆయన కంచికచర్ల అభివృద్ధికి కృషి చేశారు. ఆయన మృతిపట్ల పలువురు తీవ్రసంతాపం వ్యక్తం చేయడంతోపాటు ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కేసులు నమోదు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): తిరుమలగిరిలో శనివారం రాత్రి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తలు దాడిచేసి గాయపరిచిన ఘటనపై ఆరుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ ఆదివారం తెలిపారు. దాడి ఘటనకు సంబంధించి టీడీపీ కార్యకర్తలైన గుమ్మా వెంకటేష్, ఇమ్మడి వెంకటేష్, గుండు సురేష్, గుమ్మా హేమంత్, బాతకట్ల సాయి, దర్శి కార్తీక్‌లపై కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా టీడీపీ కార్యకర్తలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలువురిపై మరో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

వెయ్యి మంది పోలీసులతో బందోబస్తు



నందిగామ: నందిగామలో పలు పోలింగ్ కేంద్రాలను విజయవాడ రూరల్ డీసీపీ కె శ్రీనివాసరావు ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో పోలింగ్ సందర్భంగా వెయ్యిమంది పోలీసులతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డీసీపీ వెంట నందిగామ ఏసీపీ రవికిరణ్, ఇన్‌స్పెక్టర్ హనీష్ ఉన్నారు.

ఓటేసేందుకు ఎందాకైనా...

పెనుగంచిప్రోలు/నందిగామ/జగ్గయ్యపేట/కంచికచర్ల/వత్సవాయి: భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును వినియోగించుకోవడం బాధ్యతగా భావిస్తూ ఎంతోమంది ఓటర్లు సుదూర ప్రాంతాల నుంచి సొంతూళ్లకు చేరుకుంటున్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి నిమిత్తం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతోపాటు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి సుదూర ప్రాంతాల్లో ఉంటున్నవారు ఎంతో బాధ్యతాయుతంగా పోలింగ్‌నాటికి సొంతూళ్లకు వస్తున్నారు. ఇప్పటికే నందిగామ, జగ్గయ్యపేట పట్టణాలతోపాటు నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాలకు చెందిన వేలాది మంది ఇప్పటికే స్వగ్రామాలకు చేరుకోగా, మరికొంతమంది సోమవారం ఉదయం పోలింగ్ ప్రారంభమయ్యే సమయానికి సొంతూళ్లకు చేరుకుంటారని వారు కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఓట్లపండుగ కోసం సుదూర ప్రాంతాల నుంచి తరలివస్తున్న వారితో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన తమ ఓటును వినియోగించుకునేందుకు కొన్ని వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి స్వగ్రామాలకు వచ్చిన వీరిని నిజమైన ప్రజాస్వామ్య పరిరక్షకులుగా చెప్పవచ్చు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆయా ఓటర్ల అభిప్రాయాలు..వారి మాటల్లోనే..

ఓటు వేయడం ముఖ్యం..



రాజ్యాంగం మనకు కల్పించిన గొప్పవరం ఓటు హక్కు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను అందరూ గుర్తించాలి. నేను ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి నందిగామ వచ్చాను.

సిహెచ్.వి.ప్రియాంక, నందిగామ

కుటుంబంతో సహా వచ్చా..



తెలంగాణ రాష్ట్రంలోని గజ్వేల్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టులో సివిల్ ఇంజినీర్‌గా చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉంది. అందుకే స్వగ్రామం లింగగూడెంలో ఓటు వేసేందుకు కుటుంబంతో సహా వచ్చాను.

భీమవరపు కుమార్, లింగగూడెం, పెనుగంచిప్రోలు మండలం

ఓటు కోసమే వచ్చా...



నేను హైదరాబాద్‌లో బిజినెస్ చేస్తుంటాను. ఓటు హక్కును వినియోగించుకునేందుకు హైదరాబాద్ నుంచి స్వగ్రామం పెండ్యాల వచ్చాను. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగించుకోవడాన్ని అందరూ అదృష్టంగా భావించాలి.

షేక్ అక్బర్, పెండ్యాల, కంచికచర్ల మండలం.

ఓటు వజ్రాయుధం..



నేను హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాను. ఓటుహక్కు వజ్రాయుధం వంటిది. ప్రలోభాలకు గురికాకుండా ఓటెయ్యాలి. ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎంతో ఉత్సాహంతో వచ్చాను.

షేక్ జరీనా, వేములనర్వ, వత్సవాయి మండలం

బెంగుళూరు నుంచి వచ్చాను..



నేను బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాను. ఎన్నికల సమయం కావడంతో ఓటు వేసేందుకు వచ్చాను. ఓటు వేయడాన్ని బాధ్యతగా భావిస్తున్నాను.

పోలినీడి జయరాం, అనుమంచిపల్లి

రాజ్యాంగం కల్పించిన హక్కు..



ఓటు వేసేందుకు చెన్నై నుంచి జగ్గయ్యపేట వచ్చాను. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఓటేసేందుకు ఎంతదూరమైనా వెళ్లాలి.

కర్రి తనోజ్, జగ్గయ్యపేట

ఓటెయ్యడం బాధ్యత..



నేను హైదరాబద్ నుంచి ఓటు వేసేందుకు స్వగ్రామం పెనుగంచిప్రోలు వచ్చాను. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికలు మన భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేసినప్పుడే సమాజం బాగుపడుతుంది.

కొరివి సుజాత, పెనుగంచిప్రోలు

అమలులో 144 సెక్షన్

కంచికచర్ల : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓటర్లంతా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ వి.సుస్వాగతం కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలో మొత్తం 56 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ సామగ్రితో ఎన్నికల సిబ్బంది ఇప్పటికే ఆయా గ్రామాలకు చేరుకున్నారు.

మహిళా ఓటర్లే కీలకం

జగ్గయ్యపేట: నియోజకవర్గంలో మొత్తం 2,05,364మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 98,463మంది, మహిళా ఓటర్లు 1,06,888 మంది, థర్డ్‌జెండర్ ఓటర్లు 13మంది ఉన్నారు. జగ్గయ్యపేట మండలంలో మొత్తం 98,111మంది ఓటర్లు ఉండగా, వత్సవాయి మండలంలో 50,017మంది, పెనుగంచిప్రోలు మండలంలో 41,815మంది, నందిగామ మండలంలోని ఏటిపట్టు గ్రామాల్లో 15,421మంది ఓటర్లు ఉన్నారు.

నందిగామలో 2,05,480మంది ఓటర్లు..

నందిగామ: నందిగామ నియోజకవర్గంలో మొత్తం 2,05,480మంది ఓటర్లు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుష ఓటర్లు 99,398మంది, మహిళలు 1,06,076మంది, థర్డ్ జెండర్ ఓటర్లు ఆరుగురు ఉన్నారు.

విధుల నిర్వహణ బాధ్యతగా భావించాలి

పరిశీలకులు నరేందర్‌సింగ్ బాలి

నందిగామ: ఎన్నికల నిర్వహణను ఉద్యోగులంగా తమ బాధ్యతగా భావించాలని నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి సూచించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి ఆదివారం పోలింగ్ సామగ్రిని అందజేశారు. స్థానిక కాకాని వేంకటరత్నం కళాశాలలో జరిగిన పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ పరిశీలించారు. ప్రతి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికలు పకడ్బందీగా, అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో ఎన్నికల విధులు నిర్వర్తించడం గౌరవప్రదమైన పనిగా భావించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అధికారులు, సిబ్బంది సర్వ సన్నద్ధం కావాలన్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. సోమవారం ఉదయం 5.30గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు నిర్వహించే పోలింగ్‌లో పాల్గొని ఓటర్లంతా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.




పోలింగ్ సామగ్రి పంపిణీని పరిశీలిస్తున్న నరేందర్‌సింగ్ బాలి

ఓటుహక్కు ప్రాధాన్యం గుర్తించాలి

జగ్గయ్యపేట అర్బన్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని సీపీఐ పట్టణ కార్యదర్శి, న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి అందరూ ఓటు వేయాలని ప్రజలను కోరారు.





ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

నందిగామ నియోజకవర్గ ఓటరు మహాశయులారా... ఆలోచించండి

నిస్వార్ధ ప్రజా సేవకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికిఅహర్నిశలు శ్రమించే మంచి మనిషి. సౌమ్యులు, మన ప్రియతమ నేత

శ్రీ మొండితోక జగన్‌మోహనరావు గారు

నందిగామ నియోజకవర్గం YSR CP తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయుచున్నారు.

కావున తమ అమూల్యమైన ఓటును **ఫ్యాన్‌గుర్తుపై** వేసి అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన

పోలింగ్ VOTE 13 మే 2024

శ్రీ మొండితోక జగన్‌మోహనరావు గారు
వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి

నందిగామ నియోజకవర్గం బ్యాలెట్ నమూనా

1.				
2.				
3	మొండితోక జగన్‌మోహనరావు			
4				
5				
6				
7				
8				

- గత 59 నెలలుగా అందుతున్న పథకాలు అన్ని కొనసాగాలన్నా
- విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారికత మరింత అభివృద్ధి చెందాలన్నా
- ఆసరా, కాపునేస్తం, లా నేస్తం, విద్యాదీవెన, విద్యాకానుక, అమ్మఒడి, ఆరోగ్య ఆసరా కొనసాగాలన్నా
- వాలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి సంక్షేమ పథకాలు అందించాలన్నా
- లంచాలులేని, **దళారీలు** లేని పరిపాలన కావాలన్నా
- ప్రతి గ్రామం, గాంధీజీ కలలుగన్న స్వరాజ్యంగా అభివృద్ధి చెందాలన్నా
- అవ్వా తాతలకు ఇంటి వద్దనే పింఛన్లు అందాలన్నా
- ప్రతి విద్యార్థికి నాడు-నేడు ద్వారా ఉన్నత విద్య చదవాలన్నా
- ప్రతి పేద కుటుంబానికి మేలు జరగాలన్నా
- ప్రతి రైతుకు మేలు జరగాలన్నా
- రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్ళాలన్నా

ఫ్యానుగుర్తుపై రెండు ఓట్లు వేద్దాం...
మన జగనన్నకు చారిత్రాత్మక విజయాన్ని మళ్ళీ అందిద్దాం..

గత 59 నెలలుగా నందిగామ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి

* 100 పడకల ఆస్పత్రి శంకుస్థాపన జరిగి నిర్మాణ దశలో ఉంది భవిష్యత్తులోవైద్య కళాశాలగా కూడా రూపాంతరం చెందుతుంది.* కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయటం జరిగింది.. * దశాబ్దాల నాటి కల అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశాము.* జిల్లాలో ప్రథమంగా నందిగామ పట్టణంలో కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు * పశువుల వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏర్పాటు. * వ్యవసాయ మార్కెట్ కమిటీలో భూసార మరియు విత్తన పరిశోధన కేంద్రం ఏర్పాటు* పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశాము. * బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అభివృద్ధి చేసాము. * నందిగామ నగర పంచాయతీ నుంచి పురపాలక సంఘంగా ఉన్నతి.* నందిగామ పట్టణంలోని డ్రైన్లు మరియు CC రోడ్లు నిర్మించాము .* సీఎం రోడ్డును విస్తరించి ఎన్టీఆర్ రోడ్డుగా నామకరణం చేసి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు * నందిగామ ప్రధాన రహదారులు చందర్లపాడు, రామన్నపేట రోడ్లను విస్తీర్ణం చేసి అభివృద్ధి చేస్తున్నాం. * గాంధీ సెంటర్లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన అతి పెద్ద నట్ & బోల్ట్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశాము.* గాంధీ సెంటర్ అభివృద్ధి మరియు సెంటర్లో ప్రముఖుల విగ్రహాలు క్రమ పద్ధతిలో ఏర్పాటు * అనాసాగరంలో వై.ఎస్.ఆర్., & వి.ఎం. రంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు * రూ. 1.30 కోట్లతో నందిగామ రామలింగేశ్వర స్వామి వారి ఆలయానికి మరమ్మతులు మరియు నూతన రథం ఏర్పాటు చేశాము. * అనాసాగరంలో వాటర్ రిజర్వాయర్ మరియు పైప్ లైన్స్ ఏర్పాటు చేసాము. * నందిగామ పట్టణంలోని శతాబ్ద కాలం నాటి డ్రైనేజి ప్రక్షాళన చేసి దానిమీద డాక్టర్ జగనన్న వాక్ వే ను ఏర్పాటు చేసాము. * అనాసాగరం, డివిఆర్ కాలనీలో అర్బన్ హెల్త్ కేర్ సెంటర్ నిర్మించారు.

* నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు మూడు జగనన్న కాలనీల ఏర్పాటు.
* నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధి మరియు అదనపు తరగతి గదుల నిర్మాణం చేయటం జరిగింది.* శతాబ్దాల కాలం నాటి కోనేరు ప్రక్షాణలకు శ్రీకారం.
* రైతులకు రాయితీపై అత్యాధునిక వ్యవసాయ యంత్ర సామాగ్రిని అందిస్తున్నాం.
* జగనన్న సురక్ష శిభిరాల ద్వారా మెరుగైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేశాము.
* జాబ్ మేళా నిర్వహించి 334 మంది నిరుద్యోగులకు మంచి జీతభత్యాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగింది.
* నందిగామ పట్టణంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న 300 మంది అభ్యర్థులకు ఉచిత భోజన వసతితో శిక్షణ అందించటం జరిగింది.



కోవెలమూడి వెంకట నారాయణ
YSRCP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , Ex. MPP నందిగామ

C.No. 55/2024/MCMC/N.T.R./NDGM/YSR CP-1

నందిగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోమారు మన డాక్టర్ గారే ఎమ్మెల్యే కావాలి

వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, నందిగామ నియోజకవర్గం